https://teluguislam.net



# 17వ కార్యం: అల్లాహ్ కు అతి ప్రియమైన కార్యం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతగల కార్యాల్లో కొన్ని మహా ఘనత గల కార్యాలను ప్రస్తావించారు, అవి అల్లాహ్ వద్ద అతి ప్రియమైనవని మరియు అతిఉత్తమమైనవని తెలిపారు, ఇలాంటి కార్యాల పట్ల మన శ్రద్ధాశక్తులు అధికంగా ఉండాలి.

## *[1] ప్రజల్లో సంతోషాన్ని ప్రవేశింపజేయుట, కష్టాలు తొలగించుట*

అబ్దుల్లాహ్ ﵁ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ తెలిపారు:

أَحَبُّ النَّاسِ إِلَى اللهِ تَعَالَى أَنْفَعُهُمْ لِلنَّاسِ، وَأَحَبُّ الْأَعْمَالِ إِلَى اللهِ تَعَالَى سُرُورٌ تُدْخِلُهُ عَلَى مُسْلِمٍ، أَوْ تَكْشِفُ عَنْهُ كُرْبَةً، أَوْ تَقْضِي عَنْهُ دَيْنًا، أَوْ تَطْرُدُ عَنْهُ جُوعًا، وَلَأَنْ أَمْشِيَ مَعَ أَخٍ فِي حَاجَةٍ أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أَعْتَكِفَ فِي هَذَا الْمَسْجِدِ – يَعْنِي مَسْجِدَ الْمَدِينَةِ– شَهْرًا وَمَنْ كَفَّ غَضَبَهُ سَتَرَ اللهُ عَوْرَتَهُ، وَمَنْ كَظَمَ غَيْظَهُ، وَلَوْ شَاءَ أَنْ يُمْضِيَهُ أَمْضَاهُ مَلأَ اللهُ قَلْبَهُ رَجَاءً يَوْمَ الْقِيَامَةِ، وَمَنْ مَشَى مَعَ أَخِيهِ فِي حَاجَةٍ حَتَّى يَتَهَيَّأَ لَهُ أَثْبَتَ اللهُ قَدَمَهُ يَوْمَ تَزُولُ الْأَقْدَامِ وَإِنَّ الْخُلُقَ السَّيِّئَ لَيُفْسِدُ الْعَمَلَ كَمَا يُفْسِدُ الْخَلُّ الْعَسَلَ

**"ప్రజల్లో వారి కొరకు అధిక ప్రయోజనపరుడే అల్లాహ్ కు ఎక్కువ ప్రియుడైనవాడు. అల్లాహ్ కు ఎక్కువగా ప్రియమైన సత్కార్యాల్లో ముస్లింకు సంతోషం కలిగించుట, అతని కష్టాని దూరం చేయుట, అప్పును చెల్లించుట, ఆకల్ని తీర్చుట. నేను నా ఈ మస్జిద్ (మదీనా తయిబాలోని మస్జిదె నబవి)లో ఒక మాసం ఏతికాఫ్ లో ఉండడం కంటే నా ముస్లిం సోదరుని వెంట నడచి అతని ఏదైనా అవసరాన్ని తీర్చడం నాకు ఎక్కువ ఇష్టమైనది. ఎవరు తన కోపాన్ని మింగేస్తాడో అల్లాహ్ అతని**

https://teluguislam.net



**రహస్యాలను కాపాడతాడు, ఎవరు తన కోపాన్ని–తలచుకుంటే కోపం ప్రకారం ఆచరించవచ్చు కాని అలా ఆచరించకుండా– దిగమింగుతాడో అల్లాహ్ ప్రళయదినాన అతని హృదయాన్ని ఆశలతో నింపేస్తాడు. ఎవరు తన సోదరుని వెంట నడచి అతని ఏదైనా అవసరాన్ని పూర్తి చేస్తాడో, అల్లాహ్ పాదాలు కదలిపోయే రోజు అతని పాదాలను స్థిరంగా ఉంచుతాడు. వెనిగర్ తేనెను పాడు చేసినట్లు దుష్ప్రవర్తన సత్కర్మల్ని పాడు చేస్తుంది.** (తబ్రానీ కబీర్ 3187, సహీహుల్ జామి అల్బానీ 176).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు:

مِنْ أَفْضَلِ الْعَمَلِ إِدْخَالُ السُّرُورِ عَلَى الْمُؤْمِنِ: يَقْضِي عَنْهُ دَيْنًا، يَقْضِي لَهُ حَاجَةً، يُنَفِّسُ عَنْهُ كُرْبَةً

**"విశ్వాసునికి సంతోషం కలుగజేయుట అతి ఉత్తమమైన ఆచరణలో లెక్కించబడుతుంది: అంటే అతని అప్పు తీర్చుట, అతని అవసరాన్ని పూర్తి చేయుట, అతనిపై ఉన్న కష్టాన్ని తొలగించుట".** (బైహఖీ ఫీ షొఅబిల్ ఈమాన్ 7274, సహీహుల్ జామి 5897).

## *[2]* ప్రజలకు అవస్థ కలిగించకుండా ఉండుట

سَأَلْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقُلْتُ: يَا رَسُولَ اللهِ، أَيُّ الْأَعْمَالِ أَفْضَلُ؟ قَالَ: «**الصَّلَاةُ عَلَى مِيقَاتِهَا**» قُلْتُ: ثُمَّ مَاذَا يَا رَسُولَ اللهِ؟ قَالَ: «**بِرُّ الْوَالِدَيْنِ**» ، قُلْتُ: ثُمَّ مَاذَا يَا رَسُولَ اللهِ؟ قَالَ: «**أَنْ يَسْلَمَ النَّاسُ مِنْ لِسَانِكَ**»

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అడిగాను, ప్రవక్తా! ఆచరణల్లో అతిఉత్తమమైనది ఏ ఆచరణ అని? ప్రవక్త చెప్పారు: **"నమాజు దాని**

https://teluguislam.net



**సమయంలో చేయుట**". ఆ తర్వాత ఏదీ అని అడిగాను, "**తల్లిదండ్రుల పట్ల సేవ సద్వర్తన**" అని చెప్పారు, ఆ తర్వాత ఏదీ అని మళ్ళీ అడిగాను, అప్పుడన్నారు: "**ప్రజలు నీ నాలుక (మాటలతో అవస్త కలగకుండా) నుండి సురక్షితంగా ఉండాలి**". (తబ్రానీ కబీర్ 9802, షేఖ్ అల్బానీ సహీహుత్తర్గీబ్ 2852లో సహీ అన్నారు).

అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ఏ ఇస్లాం ఉత్తమమైనది అని నేను అడిగినప్పుడు

مَنْ سَلِمَ الْمُسْلِمُونَ مِنْ لِسَانِهِ، وَيَدِهِ

"**ఎవని నోటి మరియు చేతలతో ఇతర ముస్లిములు సురక్షితంగా ఉంటారో అలాంటి వ్యక్తి ముస్లిం**". (బుఖారి 11, ముస్లిం 42).

## *[3] మనిషి తన హృదయాన్ని అన్యాయం, అత్యాచారం మరియు కపటము, ఈర్ష్యలు లేకుండా శుభ్రంగా ఉంచుట*

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ఉత్తమ పురుషుడెవడు అని అడిగినప్పుడు, ప్రవక్త చెప్పారు:

كُلُّ مَخْمُوم الْقَلْبِ، صَدُوقِ اللِّسَانِ ، قَالُوا: صَدُوقُ اللِّسَانِ، نَعْرِفُهُ، فَمَا مَخْمُومُ الْقَلْبِ؟ قَالَ: هُوَ التَّقِيُّ النَّقِيُّ، لَا إِثْمَ فِيهِ، وَلَا بَغْيَ، وَلَا غِلَّ، وَلَا حَسَدَ

"**మఖ్మూముల్ ఖల్బ్ మరియు సత్యవంతుడు. వారన్నారు: ప్రవక్తా! సత్యవంతుడు తెలుసు, కాని మఖ్మూమ్ ఖల్బ్ అంటే ఎవరు? అప్పుడు ప్రవక్త చెప్పారు: భయభీతగలవాడు, పరిశుద్ధుడు. పరిశుద్ధుడు అంటే మనస్సులో ఏ పాప కోరిక, అత్యాచార ఆలోచన, కపటం మరియు ఈర్ష్యలు లేనివాడు**". (ఇబ్ను మాజ పదాలు 4216, బైహఖీ, షేఖ్ అల్బానీ సహీహుత్తర్గీబ్ 2889లో సహీ అన్నారు).

https://teluguislam.net



## [4] బంధుత్వం తెంచేవారితో పెంచుకొనుట, ఇవ్వనివారికి ఇచ్చుట మరియు ప్రతీకారం తీర్చుకోక పోవుట

ఉక్బా బిన్ ఆమిర్ ﷺ ఉల్లేఖించారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి, ఆయన చేయి పట్టుకొని, ప్రవక్తా! ఘనతగల సత్కార్యాల గురించి చెప్పండి అని విన్నవించుకున్నాను. అప్పుడు ప్రవక్త చెప్పారు:

يَا عُقْبَةُ، صِلْ مَنْ قَطَعَكَ، وَأَعْطِ مَنْ حَرَمَكَ، وَأَعْرِضْ عَمَّنْ ظَلَمَكَ

**"ఉక్బా! బంధుత్వాన్ని తెంచుకున్నవానితో నీవు బంధుత్వం పెంచుతూపో, నీకు ఇవ్వని వారికి నీవు ఇస్తూ ఉండు, నీపై దౌర్జన్యం చేసిన వ్యక్తి పట్ల శ్రద్ధ ఇవ్వకు"**. (అహ్మద్ –అల్ ఫత్ హుర్రబ్బానీ- 19/82, హాకిం 7285, షేఖ్ అల్బానీ సహీహుత్తర్గబ్ 2536లో సహీ లిగైరిహీ అన్నారు).

## [5] అల్లాహ్ స్మరణ మరియు ప్రశంసలతో నాలుకను తడిగా ఉంచాలి

మాలిక్ బిన్ యుఖామిర్ రహిమహుల్లాహ్ ఉల్లేఖించారు, ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహు అన్హు వారితో చెప్పారు: ప్రవక్త నుండి వీడ్కోలు తీసుకుంటున్నప్పుడు నేను చివరిగా అడిగిన మాట ఏమిటంటే: అల్లాహ్ కు ప్రీతికరమైన ఆచరణ ఏది? దానికి ప్రవక్త ఇలా సమాధానమిచ్చారు:

أَنْ تَمُوتَ وَلِسَانُكَ رَطْبٌ مِنْ ذِكْرِ اللهِ

**"నీవు చనిపోతున్నప్పుడు నీ నాలుక అల్లాహ్ స్మరణతో తడిగా ఉండాలి"**. (ఇబ్ను హిబ్బాన్ 818, తబ్రానీ కబీర్ 18, షేఖ్ అల్బానీ సహీహుత్ తర్గీబ్ 1492లో సహీ అన్నారు).

సమురః బిన్ జుందుబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు:

https://teluguislam.net



أَحَبُّ الْكَلَامِ إِلَى اللهِ أَرْبَعٌ: سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ لِلهِ، وَلَا إِلَهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ. لَا يَضُرُّكَ بِأَيِّهِنَّ بَدَأْتَ

**"అల్లాహ్ కు అతి ప్రియమైన పలుకులు నాలుగు: సుబ్ హానల్లాహ్, అల్ హందులిల్లాహ్, లాఇలాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్. ఈ నాల్గిట్లో దేని నుండి నీవు మొదలు పెట్టినా ఏ నష్టమూ లేదు"**. (ముస్లిం 2137).

عَنْ أَبِي ذَرٍّ، قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ، أَوْصِنِي. قَالَ: **إِذَا عَمِلْتَ سَيِّئَةً فَأَتْبِعْهَا حَسَنَةً تَمْحُهَا** . قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ، أَمِنَ الْحَسَنَاتِ لَا إِلَهَ إِلَّا اللهُ؟ قَالَ: **هِيَ أَفْضَلُ الْحَسَنَاتِ.**

అబూ జర్ర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్తా! నాకు ఏదైనా ఉపదేశించండి అని ప్రవక్తతో విన్నవించుకోగా, ఆయన చెప్పారుః నీతో ఏదైనా పాపం జరిగితే వెంటనే పుణ్యం చేయి, అది దానిని తుడిచివేస్తుంది. నేనడిగాను, ప్రవక్తా! లాఇలాహ ఇల్లల్లాహ్ కూడా పుణ్యకార్యాల్లో ఒకటా? ప్రవక్త చెప్పారు: అది పుణ్యాల్లో అతిశ్రేష్ఠమైనది. (అహ్మద్ —అల్ ఫత్ హుర్రబ్బానీ- 14/209, షేఖ్ అల్బానీ సహీహుత్ తర్గీబ్ 3162లో సహీ అన్నారు).

అందుకే లాఇలాహ ఇల్లల్లాహ్ విశ్వాస భాగాల్లో చాలా ఉన్నత స్థానానికి చెందినది.

అబూ ఉమామ ﵁ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ చెప్పారు:

مَنْ هَالَهُ اللَّيْلُ أَنْ يُكَابِدَهُ، وَبَخِلَ بِالْمَالِ أَنْ يُنْفِقَهُ، وَجَبُنَ عَنِ الْعَدُوِّ أَنْ يُقَاتِلَهُ، فَلْيُكْثِرْ أَنْ يَقُولَ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ، فَإِنَّهَا أَحَبُّ إِلَى اللهِ مِنْ جَبَلِ ذَهَبٍ وَفِضَّةٍ يُنْفَقَانِ فِي سَبِيلِ اللهِ عَزَّ وَجَلَّ

https://teluguislam.net



**“ఎవరు రాత్రి వేళ మేల్కొని (తహజ్జుద్ కై) శ్రమ పడుటకు భయపడ్డాడో, ధనాన్ని (అల్లాహ్ మార్గంలో) ఖర్చు చేయుట నుండి పిసినారితనం వహించాడో మరియు శత్రువుతో పోరాడడానికి పిరికితనం వహించాడో అతను అధికంగా సుబ్ హానల్లాహి వబిహందిహీ అనాలి. ఈ పదాలు అల్లాహ్ దృష్టిలో అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టబడ్డ వెండి, బంగారాల కంటే ఎక్కువ ఇష్టమైనవి, ప్రియమైనవి”**. (తబ్రానీ కబీర్ 7795, అల్బానీ సహీహుత్తర్గీబ్ 1541లో సహీ లిగైరిహీ అని అన్నారు).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అబూ జర్ గిఫారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

أَلَا أُخْبِرُكَ بِأَحَبِّ الْكَلَامِ إِلَى اللهِ؟ قُلْتُ: يَا رَسُولَ اللهِ أَخْبِرْنِي بِأَحَبِّ الْكَلَامِ إِلَى اللهِ، فَقَالَ: إِنَّ أَحَبَّ الْكَلَامِ إِلَى اللهِ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ

**“అల్లాహ్ కు అతిగా ప్రియమైన పలుకులేమిటో తెలుపనా? అని అడిగారు ప్రవక్త. నేను అన్నాను: ప్రవక్తా! అల్లాహ్ కు అతిగా ప్రియమైన పలుకులేమిటో తెలుపండి, ప్రవక్త చెప్పారు: అల్లాహ్ కు అతిగా ప్రియమైన పలుకులు: సుబ్ హానల్లాహి వబిహందిహి”.**

ప్రవక్త ﷺ చెప్పారని అబూ జర్ర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

أَحَبُّ الْكَلَامِ إِلَى اللهِ: سُبْحَانَ اللهِ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ

**“అల్లాహ్ కు చాలా ప్రియమైన పలుకులు: సుబ్ హానల్లాహి లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి సుబ్ హానల్లాహి వబిహందిహి”**. (అదబుల్ ముఫ్రద్ 638, షేఖ్ అల్బానీ సహీ అన్నారు).

https://teluguislam.net



ప్రవక్త ﷺ తెలిపారని అనస్ బిన్ మాలిక్ ؓ ఉల్లేఖించారు:

التَّأَنِّي مِنَ اللهِ، وَالْعَجَلَةُ مِنَ الشَّيْطَانِ، وَمَا شَيْءٌ أَكْثَرَ مَعَاذِيرَ مِنَ اللهِ، وَمَا مِنْ شَيْءٍ أَحَبَّ إِلَى اللهِ مِنَ الْحَمْدِ

**"నిదానం అల్లాహ్ వైపు నుండి, తొందరపాటు షైతాన్ తరఫు నుండి. అల్లాహ్ కంటే ఎక్కువ సాకులను వినేవాడు మరెవడూ లేడు. అల్లాహ్ కు హంద్ (ఆయన్ని స్తుతించడం) కంటే ఎక్కువ మరేదీ ఇష్టం లేదు".** (అబూ యఅ్‌లా 4256, షేఖ్ అల్బానీ సహీహుత్ తర్గీబ్ 1572లో సహీ అన్నారు).

ఇమ్రాన్ బిన్ హుసయ్యిన్ ؓ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ తెలిపారు:

إِنَّ أَفْضَلَ عِبَادِ اللهِ يَوْمَ الْقِيَامَةِ الْحَمَّادُونَ

**"నిశ్చయంగా ప్రళయదినాన అల్లాహ్ దాసుల్లో అతిశ్రేష్ఠులు హమ్మాదూన్ (అల్లాహ్ ను అధికంగా స్తుతించేవారు)".** (తబ్రానీ కబీర్ 254, షేఖ్ అల్బానీ సహీహుల్ జామి 1571లో సహీ అన్నారు).

ఇంతకు ముందు 14వ కార్యంలో త్రాసులో బరువుగా ఉండే కొన్ని జిక్ర్, స్మరణల గురించి తెలుపబడింది. నీవు తప్పక ఆ పేజీలను తిరిగి వెయ్యి, దినమంతా వాటి ద్వారా నీ నాలుకను తడిగా ఉంచు.

ముహమ్మద్ అల్ ఖురజీ రహిమహుల్లాహ్ చెప్పారు: ఒకవేళ జిక్ర్ చేయకుండా ఉండే అనుమతి ఇవ్వబడితే జకరియ్యా అలైహిస్సలాంకు ఇవ్వబడేది, కాని చదవండి:

﴿ آيَتُكَ أَلَّا تُكَلِّمَ النَّاسَ ثَلَاثَةَ أَيَّامٍ إِلَّا رَمْزًا وَاذْكُرْ رَبَّكَ كَثِيرًا ﴾

**నీ కొరకు నిదర్శనం ఏమిటంటే, మూడు రోజుల వరకు నువ్వు సైగలు చేయటం తప్ప జనులతో మాట్లాడ లేవు. నీవు నీ ప్రభువును అధికంగా స్మరిస్తూ ఉండు. (ఆలె ఇమ్రాన్ 3:41).**

https://teluguislam.net



ఒకవేళ జిక్ర్ ను మానుకునే అనుమతి ఉంటే అల్లాహ్ మార్గంలో యుద్ధం చేసేవారికి ఉండేది, కాని చదవండి:

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا لَقِيتُمْ فِئَةً فَاثْبُتُوا وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا﴾ {الأنفال:٤٥}

**ఓ విశ్వాసులారా! మీరు ఏ ప్రత్యర్థి సైన్యాన్ని అయినా ఎదుర్కొవలసి వచ్చినప్పుడు నిలకడ చూపండి. అత్యధికంగా అల్లాహ్ ను స్మరించండి. (అన్ఫాల్ 8:45).**

## *[6] అల్లాహ్ భయంతో కంటితడ పెట్టుకోవటం*

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారని అబూ ఉమామ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

لَيْسَ شَيْءٌ أَحَبَّ إِلَى اللهِ مِنْ قَطْرَتَيْنِ وَأَثَرَيْنِ، قَطْرَةٌ مِنْ دُمُوعٍ فِي خَشْيَةِ اللهِ، وَقَطْرَةُ دَمٍ تُهَرَاقُ فِي سَبِيلِ اللهِ، وَأَمَّا الأَثَرَانِ: فَأَثَرٌ فِي سَبِيلِ اللهِ، وَأَثَرٌ فِي فَرِيضَةٍ مِنْ فَرَائِضِ اللهِ

**"అల్లాహ్ కు రెండు చుక్కలు (డ్రాప్స్) మరియు రెండు గుర్తులు (మచ్చలు) కంటే ఎక్కువ ప్రియమైనవి, ఇష్టమైనవి మరేమీ లేవు. ఒకటి: అల్లాహ్ భయంతో రాలిపడే కన్నీటి చుక్క. రెండు: అల్లాహ్ మార్గంలో (పోరాడినప్పుడు) చిందే రక్తపు బొట్టు. ఇక రెండు గుర్తుల్లో ఒకటి: అల్లాహ్ మార్గంలోని గుర్తులు. రెండు: అల్లాహ్ విధుల్లోని ఏదైనా విధిని నెరవేర్చినందుకు పడిన గుర్తు".** (తిర్మిజి 1669, తబ్రానీ కబీర్ 7918, షేఖ్ అల్బానీ సహీహుత్ తర్గీబ్ 1326లో హసన్ అన్నారు).

ముల్లా అలీ ఖారీ రహిమహుల్లాహ్ చెప్పారు: అల్లాహ్ మార్గంలోని గుర్తు అంటే వచ్చి పడిన దుమ్ము వల్ల, కలిగిన పుండు లేదా విద్యాభ్యాసంలో పడిన సిరా. అల్లాహ్ విధుల్లోని ఓ విధి నెరవేర్చినందుకు పడిన గుర్తు

https://teluguislam.net



అంటే చలి కాలంలో వుజూ చేస్తున్నందుకు చేతుల్లో కాళ్లల్లో చీలికలు పడుట, వుజు తడి మిగిలి ఉండుట, సజ్దా చేయడం వల్ల నొసటిపై మచ్చ పడుట, ఉపవాసంలో నోటి ద్వార వాసన వచ్చుట, హజ్ లో కాళ్ళకు దుమ్ము పట్టుట లాంటివి.

## *[7] నమాజ్ ఆరంభంలో చదివే దుఆ*

నమాజు ఆరంభంలో చదివే దుఆలు ఎన్నో ఉన్నాయి, సుమారు పన్నెండు వరకు ఉన్నాయి, వాటిలో ప్రఖ్యాతి గాంచినది ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖించినది, ప్రవక్త ﷺ నమాజు ఆరంభంలో ఈ దుఆ చదివేవారు: **సుబ్ హానకల్లాహుమ్మ వబిహందిక వతబారకస్ముక వతఆలా జద్దుక వలాఇలాహ గైరుక.** ఈ దుఆ అల్లాహ్ కు ప్రియమైన పలుకుల్లో ఒకటి. అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు ప్రవక్త ﷺ చెప్పారు:

إِنَّ أَحَبَّ الْكَلَامِ إِلَى اللهِ أَنْ يَقُولَ الْعَبْدُ: سُبْحَانَكَ اللهُمَّ وَبِحَمْدِكَ، وَتَبَارَكَ اسْمُكَ، وَتَعَالَى جَدُّكَ، وَلَا إِلَهَ غَيْرَكَ، وَإِنَّ أَبْغَضَ الْكَلَامِ إِلَى اللهِ أَنْ يَقُولَ الرَّجُلُ لِلرَّجُلِ: اتَّقِ اللهَ فَيَقُولُ: عَلَيْكَ نَفْسَكَ

**"నిశ్చయంగా అల్లాహ్ కు ప్రియమైన పలుకులు, మనిషి ఇలా పలకడం సుబ్ హానకల్లాహుమ్మ వబిహందిక వతబారకస్ముక వతఆలా జద్దుక వలాఇలాహ గైరుక** (భావం: ఓ అల్లాహ్! నీ స్తోత్రముతో పాటు నీ పవిత్రతను కొనియాడుతున్నాము, నీ నామము చాలా శుభము గలది, నీ కీర్తి ఉన్నతమైనది, నీ తప్ప ఆరాధ్యదైవం లేదు). **అల్లాహ్ కు ఇష్టం లేని పలుకులు: ఒక వ్యక్తి మరో వ్యక్తితో నీవు అల్లాహ్‌కు భయపడు అని చెబితే, నీది నీవు చూసుకో అని సమాధానమివ్వడం".** (నిసాయి కుబ్రా పదాలు 10685, తబ్రానీ కబీర్ 8587, సహీహా అల్బానీ 2939).

## [8] ఎడతెగకుండా చేసే కొంచమైన సత్కార్యం ఎక్కువగా చేసి వదిలేసే సత్కార్యానికంటే ఎంతో ఉత్తమం

ఘనతగల సత్కార్యాలలో ఏదైనా చిన్నపాటి సత్కార్యమైనా చూస్తూపోవడం, దీర్ఘకాలికంగా, మాటిమాటికి చేయడం ఒకసారి చేసి వదిలేయడం కంటే చాలా మేలు. ఉందాహరణకు: స్వచ్ఛంద సేవ సంస్థకు ఆర్థిక సహాయం చేస్తూ ఉండడం, ప్రతి రోజు ఖుర్ఆన్ లోని కొంత భాగ పారాయణం. ఖాసిం బిన్ ముహమ్మద్ రహిమహుల్లాహ్ ఆయిషా రజియల్లాహు అన్హా ద్వారా ఉల్లేఖించారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు:

أَحَبُّ الْأَعْمَالِ إِلَى اللهِ تَعَالَى أَدْوَمُهَا، وَإِنْ قَلَّ

**"అల్లాహ్ కు చాలా ప్రీతికరమైన సత్కార్యాలలో దానిని ఎడతెగకుండా చేయబడే సత్కార్యం, అది కొంచెం లేదా చిన్నదైనా సరే".** (ముస్లిం 783, బుఖారి 6464).

ఖాసిం చెప్పారు: ఆయిషా రజియల్లాహు అన్హా ఏదైనా సత్కార్యం చేయనారంభించిందంటే చేస్తూ ఉండేవారు.